


## పాఠశాలలు ప్రారంభించే నాటికి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**కొండపాక, జూన్ 3, ప్రభాతవార్త** విద్యా సంవత్సరం పునర్ ప్రారంభం రోజు వరకు అన్ని పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులకు సూచించారు. మంగళవారం కొండపాక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో అమ్మ అదర్శ పాఠశాల కమిటీల అధ్వర్యంలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. అయా పాఠశాలల్లో మంజూరైన విద్యుద్దీకరణ, మేజర్, మైనర్, టాయిలెట్స్ రిపేర్, జ్యాటరీ టప్స్ రిపేర్, వాటర్ సంపు తదితర పనులను తనిఖీ చేశారు. బాలికల పాఠశాలలో పాత పెంకుటి గదులను పరిశీలించి, రేకులతో షీట్‌లు వేసే అంశాన్ని పరిశీలించారు. బాలుర పాఠశాలలో పెచ్చులుడుతున్న స్లాబ్‌లను చూసి వాటిని పూర్తిగా తొలగించాలని అదేశించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులు నాణ్యతతో కూడి ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల కోసం కుట్టిస్తున్న బట్టిలను టైలర్ వద్దకు వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి, సిఒ రామస్వామి, ఎఈ తిరుపతి రెడ్డి, హెచ్‌ఎంలువిఠల్ నాయక్, శ్రీనివాస్‌లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రతి క్షణం పని చేసే వ్యక్తి హరీష్‌రావు

**కొండపాక, జూన్ 3, ప్రభాతవార్త** ప్రజల కోసం ప్రతి క్షణం పని చేసే వ్యక్తి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అని ఎంపిపి ఉపాధ్యక్షుడు, ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వరి కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రామాలయంలో దేవి రవీందర్ అధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్యాక్ వైస్ చైర్మన్ అమరేందర్‌తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కెక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుకునూరుపల్లి మండల ఏర్పాటు కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అయన అన్నారు. హరీష్‌రావు నిండు నూరెళ్ల అయురారోగ్యలతో సుఖంగా ఉండాలని అ భగవంతున్ని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఈజిఎస్ మాజీ రాష్ట్ర నాయకురాలు కొల సద్గుణ రవీందర్, సర్పంచులు బచ్చలి మహిపాల్, పూల్లోజు కిరణ్ కుమార్‌చారి, కనకయ్య, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ లక్ష్మణరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లం ఐలయ్య, కొంతం రాజు, నర్సింలు గౌడ్, కృష్ణ గౌడ్, పాల శంకర్, గౌటి సంపత్ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

## సిఎం రేవంత్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** హైదారాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయాలని అంధ్రా నాయకులు మాట్లాడడం సరికాదని..కెసిఅర్ తెలంగాణకు శ్రీరామరక్ష అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అయన సోమవారం పాల్గొని జాతీయ జెండాను, పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనాడు సమైక్య పాలనలో జై తెలంగాణ మాటను నిషేదించారు..నేడు సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ పదం మాయమైందన్నారు. రేవంత్ ఎనాడు జై తెలంగాణ అనలేదని..అయన పేరు రేవంత్‌రెడ్డి కావొచు ್..సిఎం కావొచ్చు..కానీ ఉద్యమకారుడు కాలేడన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతాడని తెలిపారు. 1969 ఉద్యమానికి, మలిదశ ఉద్యమానికి విజయాన్ని అందించింది సిద్దిపేట అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను సత్కరించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సతీష్‌కుమార్, రసమయి బాలకిషన్, దేవిప్రసాద్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు డా॥నందిని సిధారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు : సిపి

**సిద్దిపేట రూరల్, జూన్ 3, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల లెక్కింపు ఈనెల 4న జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ డా॥అనురాధ తెలిపారు. 4న ఉదయం 6 గంటల నుంచి 5వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐదుగురు కానీ అంతకంటే మించి గుమికూడ వొద్దన్నారు. ముందస్తు అనుమతి లేకేఉండా టెంట్లు, షామియానాలు వేయొద్దన్నారు. డీజే సౌండ్ పెట్టరాదని.. సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. విజయోసత్సవ ర్యాలీలు జరపొద్దని..టపాసులు కాల్చొదన్నారు. జిల్లాలోని ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీసుల సూచనలు సలహాలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

### ఘనంగా బీరప్ప జాతర ప్రారంభం



బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సుహాసినిరెడ్డి

**కొల్చారం, జూన్3 ప్రభాతవార్త:** కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సోమవారం బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ నాయకులు సోమన్నగారి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డిలు హాజరై కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లేశం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి దయతో రాష్ట్ర ప్రజలందరూ పాడిపంటలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, నాయకులు దేవదాసు, జనార్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గొండ కృష్ణ, సావిత్రిరెడ్డి, వెంకట్‌గౌడ్, బాలరాజు, దుర్గేష్‌గౌడ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కోనాపూర్ గ్రామంలో ..**

కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగలా అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, యూత్ ఐకాన్ రవితేజారెడ్డిలు హాజరైన స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ మహోత్సవానికి విరాళంగా సంతోష్‌రావు 21,500 రూపాయలు, రవితేజారెడ్డి 5,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, నాయకులు సోమ నర్సింలు, మాజీ సర్పంచి రమేష్, బేకరి శ్రీకాంత్, భాగేష్, రాజు, సంతోష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు సంతోష్‌రావు, యూత్ ఐకాన్ రవితేజారెడ్డి

## ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

### సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదు
### 4, 5వ తేదీల్లో సెక్షన్ 144 అమలు
### జిల్లా ఎస్పీ బాలస్వామి



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బాలస్వామి

**సంగారెడ్డి బ్యూరో, జూన్3 ప్రభాతవార్త:** ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని, 4, 5వ తేదీల్లో సెక్షన్ 144 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యలయంలో ఎస్పీ బాలస్వామి విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాల, అల్లూరి సీతారామ రాజు ట్రైబల్ వైల్ఫేర్ స్కూల్‌లో జూన్ 4న మంగళవారం జరిగే కౌటింగ్‌కు ఏడుగురు డీఎస్పీలు, 14 మంది సీఐలు, 42 మంది ఎస్ఐలు, 80 మంది ఏఎస్ఐ/హెచ్‌సీలు, 219 మంది పీసీ/హెచ్‌జీలు, 661 మంది మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు మొత్తం 423 మంది పోలీస్ ఫోర్స్‌తో 3 ప్లాటూన్‌ల టీజీఎస్పీ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 4వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 5వ తేదీ ఉదయం 6 గంటల వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని, నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగడం చేయకూడదన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్షన్ కమీషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అన్నారు. అధికారులు, ఏజెంట్లు, మీడియాకు ప్రవేశాలు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరిగితే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

**నర్సాపూర్‌లో..**

**నర్సాపూర్ జూన్ 3. ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు మంగళవారం జరుగనున్నందున లెక్కింపునకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు మెదక్ పార్లమెవంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలైన నర్సాపూర్‌లోని బివిఆ ర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల, గిరిజన గురకుల పాఠశాల వద్ద పోలీసులు బారీ బందోబస్తు తో మూడంచెల భద్రత వలయలంలో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ఈ కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బలగాలు మోహరించి పహారా కాస్తున్నాయి. ఈ ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా సాగెందుకు అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నర్సాపూర్ రెండు కౌంటింగ్ కేంద్రాల్లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్దం చేశామని అధికారులు తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కు సంబందించిన ఈవిఎం లు రెండు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్ర పరిచారు. ఈ భద్ర పరిచిన కేంద్రాల వద్దనే కౌంటింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లను పూర్తి చేశారు. నర్సాపూర్ సంగారెడ్డి పదాన రోడ్డులో గల బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మెదక్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నర్సాపూర్ నియోజకవర్గాల పరిధిలో లోని ఓట్ల లెక్కింపు చేపడుతుండగా నర్సాపూర్ మెదక్ ప్రదాన రోడ్డులో గల గిరిజన గురుకుల పాఠశాలలో పటాన్చెరు. సంగారెడ్డి నియోజకవర్గాల పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చరుపనున్నారు. నర్సాపూర్‌లోని రెండు కౌంటింగ్ కేంద్రాల్లో బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, దుబ్బాక ,గజ్వేల్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్లను లెక్కిస్తారు కాగా బివిఆర్ఐటి లోని ఆర్య భట్ట బ్లాక్‌లో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగనుండగా విశ్వేశ్వరయ్య బ్లాక్‌లో మెదక్, లక్ష్మి నరయ్య మెమోరియల్ బ్లాక్‌లో నర్సాపూర్, సెమినర్ హాల్,చాణక్య బ్లాక్ లో గజ్వేల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుపనున్నారు. మరో కౌంటింగ్ కేంద్రం గిరిజన బాలుర గురకుల జూనియర్ కళాశాల గ్రౌండ్ ఫ్లోర్‌లో సంగారెడ్డి నియోజకవర్గంఓట్లను లెక్కిస్తుండగా మొదటి అంతస్తులో పటాన్‌చెరు ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు.



నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి కళాశాలలో మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాటుచేసిన టేబుళ్ళు

ఏడు నియోజకవరాక్గల పోస్టల్ బ్యాలెట్ల ఓట్లను బివిఆర్ఐటి లోని ఆడిటోరియంలో లెక్కించనున్నారు. లెక్కింపు రోజున పోస్టల్ బ్యాలెట్‌లు ఉదయం 8 గంటలకు వచ్చిన వాటిని పరిగణన లోకి తీసుకుంటారు అటుతర్వాత పూర్తి స్థాయిలో లెక్కింపు మొదలు పెడతారు.కాగా మెదక్ పార్లమెంట్ ఎన్నికల బరిలో 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అధికారికంగా తుది ఫలితం తేలెంతవరకు సాయంత్రం వరకు సమయం పట్టె అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతేగాక నర్సాపూర్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముగ్గరి అధికారులను కౌంటింగ్ పరిశీలకులుగా నియమించారు.మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బాగంగా మొత్తం 147 రౌండ్లు ఉండగా 103 టేబుల్స్‌లను ఏర్పాటు చేశారు. ఈమేరకు మోదక్ నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేయగా 20 రౌండ్లు ఉంటాయి,అదేవిదంగా నర్సాపూర్ 14 టేబుల్స్ 22 రౌండ్లు, సిద్దిపేట 14 టేబుల్స్ 20 రౌండ్లు, దుబ్బాక 14 టేబుల్స్ 19 రౌండ్లు, గజ్వేల్ 15 టేబుల్స్ 22 రౌండ్లు, పటాన్ చెరు 18 టేబుల్స్ 23 రౌండ్లు, సంగారెడ్డి 14 టేబుల్స్ 21 రౌండ్లలో లెక్కింపు చేయడం జరుగుతదన్నారు. అదేవిదంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 18 టేబుల్స్ ఏర్నాటు చేయగా రెండు రౌండ్లలో పూర్తవుతుందని అధికారులు తెలిపారు. నర్సాపూర్‌లోని రెండుకౌటింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**కౌంటింగ్ కేంద్రాల వద్ద 650 మంది పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు**

నర్సాపూర్‌లో నేడు జరుగనున్న మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు లోబాగంగా బివిఆర్ఐటి, గిరిజన గురుకుల పాఠశాలలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద 650 మంది పోలీసుల బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ మేరకు సివిల్,సిఆర్‌పిఎఫ్, సాయుధ పోలీసులతో పాటు 10 మంది డీఎస్పీలు,15 మంది సిఐలు, 45 మంది ఎస్ఐ లు పోలీసులు పాల్గొన నున్నారు. ఈ మేరకు కౌంటింగ్ రోజున ఈ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటన లు జరుగకుండా పోలీసు బలగాలను మోహరించారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా సోగేందుకు ప్రజలందరు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఇఅధికారులు కోరుతున్నారు.



మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈవిఎంల భద్రత కోసం నర్సాపూర్‌లోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కాపాల గా ఉన్న పోలీసులు

## అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

### బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ

**సంగారెడ్డి బ్యూరో, జూన్3 ప్రభాతవార్త:** వర్షాకాలం సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులకు కావాల్సిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరామన్నారు. గత ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అమలు చేయకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోతే రైతులకు పరిహారం అందలేదని, ఈ ప్రభుత్వమైనా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనను తక్షణమే అమలు చేసి రైతులు న్యాయం చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మెదక్ మండల అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాహుల్, మెదక్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్‌గౌడ్, మెదక్ పట్టణ ఉపాధ్యక్షులు రాములు, బీజేపీ కార్యకర్తలు శివ, సన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని ఖాళీ స్థలంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### -కొల్చారం గ్రామానికి చెందిన బొజ్జ వీరేశం

**కొల్చారం, జూన్3 ప్రభాతవార్త:** ఇంటిని ఖాళీ స్థలంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, పాత ఇంటి ఖాళీ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, గ్రామ పంచాయితీలో తమ పేరున అమలు చేయాలంటూ అధికారులను బెదిరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బొజ్జ వీరేశం కోరారు. ఆదివారం ఆయన కొల్చారంలో విలేకరులతో మాట్లాడుతూ చనిపోయిన తన సోదరుడి ఇంటి నెంబర్ 6-3 గల ఇంటిని 2014లో గ్రామానికి చెందిన చౌరిగారి నాగభూషణం ఖాళీ స్థలంగా మోసం చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా ఇంటిని కూల్చివేసి 2020లో గ్రామ పంచాయితీలో అమలుకు ప్రయత్నించాడన్నారు. ఇదే ఇంటిని 7 ఫిబ్రవరి 2014 తన సోదరుడు తనకు విక్రయిస్తూ బాండ్ పేపర్ రాసి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయమై తాను, తన సోదరుని భార్య అయిన బొజ్జ ఉమారాణి జిల్లా అధికారులకు 2021 లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన అధికారులు జూలై 2021లో అమలును నిలుపుదల చేశారన్నారు. అప్పటి నుండి రికార్డుల్లోనూ ఇప్పటికీ తమ పేరు కొనుగుతుండటంతో ఇంటి పనులను సైతం కడుతూ వస్తున్నామన్నారు. వివాదంలో ఉన్న ఇంటిని ఎలాగైనా దక్కించుకోవాలన్న తలంపుతో సదరు వ్యక్తి గ్రామ పంచాయితీ, మండల స్థాయి అధికారులను బెదిరిస్తూ అదే ఇంటి నెంబర్ ఖాళీ స్థలంపై ఇంటి పన్ను కడుతూ ఇప్పుడు ఆ స్థలం తనదేనని, మూటేషన్ చేయాలంటూ అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆరోపించారు. గ్రామంలోని పలు వివాదాల్లో జోక్యం చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. వివాదంలో ఉన్న ఒకే ఇంటి నెంబర్‌పై ఇద్దరు వ్యక్తులకు గ్రామ పంచాయితీ రసీదు ఇవ్వడంపై ఎంపీడీవో లక్ష్మీనర్సింలును వివరణ కోరగా సోమవారం విచారణ జరిపి, తప్పని తేలితే రసీదులు ఇచ్చిన గ్రామ పంచాయితీ అధికారులపై, రసీదులు పొందిన వ్యక్తిపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన మంత్రి

### ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

**హుస్నాబాద్, జూన్3, ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఇటీవల ప్రారంభమైన జాతీయ రహదారి విస్థరణ పనుల్లో భాగంగా చేపట్టిన నాళాలు,మురుగు కాలువల నిర్మాణ పనులను సోమవారం సాయంత్రం రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా షాపులు ,ఇండ్లు కోల్పోతున్న వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుపుకున్నారు.కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ జరు గుతున్న పనుల వల్ల ప్రజలకు, వాహనదా రులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవ డంతో పాటు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెం కన్న, స్థానిక కౌన్సిలర్లు,టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, నాయకులు బంక చందు, పున్న సది,బురుగు కిష్టస్వామి.వెన్న రాజు,ముత్యాల సంజీవరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, చిత్రంలో జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత, ఎమ్మెల్యే సునితారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, జూన్3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. మెదక్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జాతీయ జెండాను పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలం గాణ తల్లి, అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

## ఎర్రారంలో ఒకే రోజు ఏడు ఇళ్లల్లో చోరీ

### అన్ని ఇళ్లు తాళాలు వేసినవే..
### బంగారం, వెండి ఆభరణాల చోరీ

**జోగిపేట, జూన్ 03, ప్రభాతవార్త:** ఎర్రారం గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు ఏడు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. చోరీ జరిగిన ఇండ్లన్నీకూడా తాళాలు వేసిఉన్నవే అవటం విశేషం. మండల పరిధిలోని ఎర్రారం గ్రామంలో ఒకే రోజు ఏడు ఇండ్లలో చోరీ జరగటంతో గ్రామస్తులు భయబ్రాంతులకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం నాడు వర్షం బాగా పడిన సందర్భంలో గ్రామంలో తాలాలు వేసి ఉన్న ఇండ్లలో రాత్రి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇందులో సుమారుటీ అన్ని ఇండ్లలో కలిపి పది తులాల బంగారు నగలు, 48 తులాల వెండి ఆభరణాలతోపాటు కొంత నగదు దోచుకెల్లినట్లు పోలీసులు వెల్లడించారు. సోమవారం ఉదయానికి గ్రామంలో తాళాలు వేసిన పలు ఇండ్లు పగులగొట్టి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ క్లూస్ టీంతో అక్కడకు చేరుకుని పలు వివరాలు సేకరించారు. ఒకేసారి ఇన్ని ఇండ్లలో చోరీకి పాల్పడటం వెనుక పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్, సిఐ అనిల్‌కుమార్ తెలిపారు.

## జాతీయ రహదారి పనుల్లో అశ్రద్ధ వహించవద్దు

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, జూన్3, ప్రభాతవార్త** జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్,అధికారులు అశ్రద్ధ వహించవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.సోమవారం జాతీయ రహదారి అధికారులు, కాంట్రక్టర్‌లతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ సోమవారం రాత్రి కురిసిన వర్షానికి జాతీయ రహదారి నిర్మాణ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రజలు ఇబ్బందులు పడకుం డా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్. ట్రాన్స్‌కో ఏఈ శశిధర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులతో పాటు నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.



ఎన్ హెచ్ అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్


అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి

## పారిశుధ్య తాగునీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూరు, జూన్ 3 ప్రభాతవార్త :** పారిశుధ్యం తాగునీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉండగా కోరం లేక పోవడంతో సమావేశం వాయిదా పడింది. అనంతరం అధికారులతో ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లడారు. జూన్ నెల ప్రారంభం అవుతుందని కాబట్టి వర్షాలు కురుస్తాయని అధికారులు పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అదే విధంగా గ్రామాల్లో తాగునీటి సమ్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. మనూరు మండల పరిధిలోని ఉసిరికపల్లి, ధన్వార్, రాయిపల్లి, ఇస్లాంపూర్,గ్రామాల్లో విద్యుత్ సక్రమంగా ఉండటం లేదని అధికారులు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే కొన్ని ప్రాంతాల్లో అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు ఉంటా యని ఎమ్మెల్యే హెచ్చరించారు. అధికారుల వద్ద పూర్తి సమాచారం ఉండాలని తెలిపారు. ఎన్నికలు పూర్తయినందున కోడ్ ముగుస్తుందని అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపీపీ అధ్య క్షురాలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ అలిమేలు మంగ, సినియర్ అసిస్టెంట్ వివేకానంద్, ఎ.ఈ. అశోక్‌రెడ్డి, ఎపీఎం వంశీ కృష్ణ, డాక్టర్లు నర్సింగ్ చౌహన్, నేతాజీ, ఎపివో ఇక్బాల్, ఎంపీటీసీ పెంటయ్య, నాయకులు భోజిరెడ్డి, సిద్దారెడ్డి, దోండిరావు, అధికా రులు పాల్గొన్నారు.

## గాలికి కూలిన షెడ్లు.. ఎగిరిన రేకులు


గాలి దూమరానికి విరిగిన చెట్ల ఇళ్ల రేకులు

**కంగ్టి, జూన్ 3 ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని చాప్టా(బి)లో ఆదివారం నాడు భారీగా వర్షాంతో పాటు గాలి భీభత్సం చేసింది.గ్రా మంలో గాలికి రేకుల షెడ్లు నెలమట్టమయ్యాయి. గ్రామానికి చెందిన వడ్డే అలేఖ్యకు (11) సంవత్సరాలు తీవ్రంగా గాయాలయ్యాయి. వారు ఉన్న షెడ్ల రేకులు గాలికి ఎగరడంతో వాటిపై వేసిన రాళ్ల అలేఖ్య వారి తల్లి వడ్డే జగ్దేవికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు సంగా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా గ్రామంలోని చెట్ల, కరెంటు స్తంభాలు నేలకు ఒరిగాయన్నారు. గ్రామంలో ప్రజలు రాత్రి అంత భయం గుప్పిట్లో ఎక్కడి నుంచి వచ్చి మామీద మా ఇళ్ల మీ ఏ చెట్టు పడుతుందోఅని భయపడ్డారు. అలాగే కొందరు ఎండకాలం వేడి నుంచి ఉపశమనం పొందమన్నారు మండలంలో ఆయా గ్రామాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షం కురియడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## భవాని మాత మందిరంలో ప్రత్యేక పూజలు


భవాని మాత వార్షికోత్స వంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 3 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని మాన్యానాయక్ తండాలో భవానీ మాత మందిరం వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. సోమవారం భవాని మాత మందిర వార్షికోత్సవ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మందిర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంగ్రామ్ మహారాజ్ చేత ఆశీర్వాదం తీసుకుని తండా వాసులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మనోహర్ పాటిల్ మాజీ సర్పంచ్, పండరిరెడ్డి మాజీ ఎంపీటీసీ బి.రాజు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు సర్దార్, అల్లభక్షి తదితరులు పాల్గొన్నారు.

## మరో భవనంలోకి మారిన హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్

**హుస్నాబాద్,జూన్3,ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం నూతన భవనంలోకి మారిందని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో గత కొద్ది ఏళ్లుగా గాంధీ చౌరస్తాలో ఉన్న కార్యాలయాన్ని ప్రస్తుతం పట్టణంలోని 6వ వార్డు రామవరం రోడ్డులో ఇంటి నెంబర్ 9-87/2లోకి మార్చబడినదని కావున హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడ,బెజ్జంకి,నంగునూర్ మండలాల ప్రజలు గమనించాలన్నారు .ఇక నుండి ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చే వారు మారిన నూతన కార్యాలయం వద్దకు రావాలని సూచించారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి హరీష్‌రావు

**హుస్నాబాద్,జూన్3,ప్రభాతవార్త** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు అని ఆయన అభిమాన సంఘం నాయకులు అన్నారు.సోమవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పొట్లపల్లిలో గల శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు చల్లగా బతకాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం హుస్నాబాద్‌లో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం సభ్యులు బత్తుల బగ్గీవన్‌రామ్,కందుకూరి సతీష్,గండె చిరంజీవి,ఎర్రబెల్లి నవీన్, పున్న సాయి కృష్ణ,కాపర్తి సాగర్‌తో పాటు తరితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


విలేకరులతో మాట్లాడుతున్న ఏసీపీ మధు

## వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితుని అరెస్టు
### బంగారు అభరణాలు, బైక్ స్వాధీనం

**చిన్నకోడూరు, జూన్ 3, ప్రభాతవార్త :** వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితున్ని చిన్నకోడూరు పోలీసులు అరెస్టు చేసినట్లు సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమ్మం రాకేష్(24) అనే నిందితుడు వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారని తెలిపారు. చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ రామునిపట్ల శివారులోని రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా టిఎస్10 ఎఫ్‌జి0350 నంబర్ గల బైక్ వెళ్తున్న రాకేష్‌ను తనిఖీ చేయగా అతని వద్ద బంగారు అభరాణాలు లభించినట్లు తెలిపారు. బంగారు అభరాణాలపై విచారించగా తడబడుతూ చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకు న్నారని తెలిపారు. హుస్నాబాద్, కొండాపూర్, చిన్నకోడూరు మండలం చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో ఓ మహిళల మెడలొంచి బంగారు పుస్తలా తాళ్లు తెంపుకొని పారిపోయినట్లు వివరించారు. నిందితుని నుంచి బంగారు అభరణా లు, బైక్ స్వాధీనం చేసుకొని రాకేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చాకచక్యంగా టెక్నాలజీతో పై నిందితున్ని పట్టుకున్నందుకు సిద్దిపేట ఏసీపీ మధు ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు. ఎస్ఐ, సిబ్బందికి త్వరలోనే పోలీసు కమిషనర్‌తో రివార్డు అందజేస్తామన్నారు. సమావేశంలో రూరల్ సీఐ శీను, చిన్నకోడూరు, బెజ్జంకి ఎస్ఐలు బాలకృష్ణ, ఏఎస్ఐ దేవయ్య, సిబ్బంది పరుశరాములు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : కృష్ణారెడ్డి


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**ములుగు, జూన్ 3 (ప్రభాతవార్త):** క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం, మంచి ఆరోగ్యం లభిస్తాయని గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడవల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన ములుగులో రైసింగ్ బుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు, యువత క్రీడలపై మొగ్గు చూపాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనేలా క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. వాలీబాల్ పోటీలను నిర్వహించడానికి ముందుకు వచ్చిన జుబేర్, కరుణాకర్‌రెడ్డి, చింతకింది రాజు, గోసుల విజయ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి
### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య


మాట్లాడుతున్న ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య

**చిన్నశంకరంపేట, జూన్ 3,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య డిమాండ్ చేశారు. సోమవారం నాడు చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం అవుతున్నందున పాఠశాలల పరిశుభ్రతకై స్కావేంజర్లను వెంటనే నియమించాలన్నారు. గత ప్రభుత్వం పాఠశాల పరిశుభ్రత భాద్యత గ్రామ పంచాయతీలకు ఇచ్చినప్పటికి అనుకున్నంత స్థాయిలో పరిశుభ్రతకు నోచుకోలేదన్నారు. కనీసం ఈ ప్రభుత్వమైన స్కావెంజర్లను నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు ఉపాధ్యాయ బదలీలు, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పదోన్నతులు లేవని, కొంత మంది ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో పనిచేస్తున్నారని, వెంటనే బదలీల ప్రక్రియ చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాద్, వెల్దుర్తి మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపాలి

**చిన్నశంకరంపేట, జూన్ 3,ప్రభాతవార్త:** అంగన్ వాడీ కేంద్రాలకు రెండు సంవత్సరాలు పైబడిన పిల్లల్ని పంపాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివకుమారి తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో అంగన్‌వాడీ అంగన్‌వాడీ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన, పౌష్టికాహారం అందించుతున్నట్లు తెలిపారు. పిల్లలకు ఆట,పాటల రూపంలో పాఠాలను నేర్పిస్తామని, తల్లితండ్రులు తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నాగరాణి,పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.


చిన్నశంకరంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ చిన్నారులు

## స్నేహితులతో వెళ్లి శవమై వచ్చాడు
### -క్వారీ గుంతలో మునిగి యువకుడు మృతి

**అమీన్‌పూర్, జూన్3 ప్రభాతవార్త:** తండ్రి మరణించడంతో చేతికి అందివచ్చిన కొడుకు తనకు, కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న తరుణంలో తల్లి కలలను విధి కల్లోలం చేసింది. కని పెంచిన తల్లికి కడుపు కోత మిగిల్చింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం దయా రా గ్రామం సమీపంలో క్వారీ గుంతలో ఈత కొట్టడానికి వెళ్లి ప్రమా దవశాత్తు క్వారీ గుంతలో మునిగిపోయి యువకుడు మృతి చెందిన ఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన కీర్తి శేషులు పల్లం నరహరి ఏకైక సంతానం పల్లం అరుణ్ (22) శనివారం సాయంత్రం అతని స్నేహితులు అయిప పల్లం కుమార్, పల్లం లక్ష్మణ్, పల్లం నరసింహ, కుంచం సురేష్‌లతో కలిసి దయారా గ్రామ శివారులోని క్రషర్ క్వారీ గుంతలో ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు అరుణ్ నీటిలో మునిగిపోయాడు. పైకి తిరిగి రాకపోవడంతో అతని తల్లి పల్లం ఉమ అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ మల్లయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆదివారం పల్లం అరుణ్ ఈత కొట్టిన క్వారీ గుంతలో గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం సాయంత్రం అరుణ్ యొక్క శవం నీరు నిల్వ ఉన్న క్వారీ గుంతలో నుంచి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్‌ది ఇయర్-2024 అవార్డు

**పటాన్‌చెరు, జూన్ 3,ప్రభాతవార్త:** హైదరబాద్‌లోని డీమ్డ్ విశ్వవిద్యాలయం, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎండీ, అక్తర్‌ఖాన్ని న్యూఢీల్లిలోని ఇండియన్ ఐకాన్ అవార్డ్స్(ఎంఎస్ఎంఈ సంస్థ) ప్రతిష్టాత్మకమైన ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్‌ది ఇయర్-2024 అవార్డుతో సత్కరించింది. ఈ విషయాన్ని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ గుర్తింపు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ రంగంలో డాక్టర్ ఖాన్ వినూత్న పరిశోధనకు నిదర్శనమన్నారు. ముఖ్యంగా డ్రోన్లు, మానవ రహిత వెళ్తనిక వాహనాల (యూఏవీ) కోసం శబ్దం లేని ప్రొపెల్లర్లు, ఫ్లెక్సిబుల్ ఏరో-వింగ్ నిర్మాణాలను అభివృద్ధి చేయడంలో ఆయన అద్భుత పనితీరును గుర్తించి ఇచ్చినట్లు తెలిపారు. అక్తర్ ఖాన్ రూపొందించిన ప్రత్యేకమైన డిజైన్ డ్రోన్ ప్రొఫెల్లర్ శబ్దాన్ని గణనీయంగా తగ్గించి, డ్రోన్ల ఏరోడైనమిక్ పనితీరును మెరుగుపర్చినట్లు వివరించారు. ప్రతిష్టాత్మక అవార్డును పొందిన అక్తర్ ఖాన్ను గీతం హైదరబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య తదితరులు అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చాడ వెంకటరెడ్డి


ఆసుపత్రిలో బాధితున్ని పరామర్శిస్తున్న చాడ వెంకటరెడ్డి

**కోహేడ, జూన్ 3, ప్రభాతవార్త :** కోహేడ మండల పరిధిలోని సముద్రాల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు . జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల బాలమల్లు అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సోమవారం అసుపత్రిలో బాధితుడు బాలమల్లును పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలమల్లు అరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలన్నారు. అయన వెంట చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలి : డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి


కుట్టు శిక్షన కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**బెజ్జంకి, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫామ్స్‌ను సకాలంలో అందించాలని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళా సంఘాల అధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో స్కూల్ యూనిఫాం కుట్టుటకు ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాలను అయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫాంలు విద్యార్థులకు అందించాలన్నారు. సరైన కొలతలతో కుట్టి పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫాంలు అందించాలన్నార. కుట్టడం వేగవంతం చేసి అన్ని పాఠశాలలకు యూనిఫాంలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సయ్య, సీసీ సారయ్యలు పాల్గొన్నారు.

## ఏఎస్ఐకి ఉత్తమ సేవా పతకం

**ములుగు, జూన్ 3 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు పోలీస్ సిబ్బందిలో ఒకరైన ఏఎస్ఐకి ఉత్తమ సేవా పతకం లభించడం ఎంతో గర్వకారణమని ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆదివారం జిల్లా కేంద్రం సిద్దిపేటలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ములుగు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావుకు ఉత్తమ పోలీస్ పతకాన్ని జిల్లా ఎస్పీ అనురాధ చేతులమీదుగా అందజేశారని తెలిపారు. ఏఎస్ఐ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎస్ఐ విజయ్‌కుమార్‌తో పాటు సిబ్బంది సహాయ సహకారాలతోనే ఇంతటి గౌరవం దక్కిందని అన్నారు.

## గొల్లపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్ జూన్ 3. ప్రభాతవార్త :** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కేతకీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆలయ నిర్మాణదాత, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈసందర్బంగా ఆలయ పూజారి హరిప్రసా ద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్యన అభిషేకం, పత్రిపూజ,నమకం, చమకం వంటి ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగాఆలయ నిర్మాణదాత, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మల్లిఖార్జునసామివిరని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో భక్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కాంపౌడ్ వాల్ కూలి ఇల్లుపై పడడంతో కూలిపోయిన ఇంటి దృశ్యం

## అకాల వర్షానికి కూలిన ఇల్లు

**హుస్నాబాద్,జూన్3,ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున రాత్రి ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది.అయితే పట్టణ కేంద్రానికి చెందిన చెవిటి పద్మ అనే మహిళ ఇంటి పక్కన ఉన్న వారి కాంపౌండ్ వాల్ కూలి వారి ఇంటిపై పడడంతో ఇల్లు పూర్తిగా కూలిపోయింది.ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని ఈదురు గాలులతో కురిసిన వర్షానికి ఇల్లు కూలడంతో తమకు దాదాపు 5లక్షల వరకు నష్టం వాటిలిందని, ఈ విషయంలో ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటుంది.

## బండి సంజయ్ గెలవాలని ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**హుస్నాబాద్,జూన్3,ప్రభాతవార్త** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా బండి సంజయ్ రెండవ సారి భారీ మెజారిటీతో గెలవాలని కోరుకుంటు హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో బిజెపి శ్రేణులు సోమవారం ప్రత్యే పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గా బండి సంజయ్,దేశ ప్రధానమంత్రిగా మోదీ మళ్లీ అధికారంలోకి రాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు శంకర్‌బాబు, పార్టీ అక్కన్నపేట మండల మాజీ అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి,నాయకులు రవి,రాంప్రసాద్,ఆకోజు అరుణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా మహేష్


కలెక్టర్‌ను కలిసి పూలమొక్కను అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా పి.మహేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. హుస్నాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న పి.మహేష్‌కు ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు అప్పగిస్తూ వ్యవసాయశాఖ కమిష నర్ ఉత్తర్వులు జారీ చేయడంతో అయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. జిల్లాలో వ్యవసాయశాఖలో నకిలీ విత్తనాల ఎరివేత, సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీలో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

## క్రమశిక్షణతో పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుంది : అనురాధ


సేవా పథకాలను అందిస్తున్న సీపీ డా॥అనురాధ

**సిద్దిపేట రూరల్, జూన్ 3, ప్రభాతవార్త :** 2023-24 సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా, సేవా పథకాలను ప్రకటించింది. సోమవారం సీపీ డా॥అనురాధ చేతుల మీదుగా సీపీ కార్యాలయంలో సేవా పథకాలను అందించి అభినందించారు. పోలీసుశాఖలో నీతి నిజాయితీ అంకితభావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అందజేయడం జరుగుతుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. క్రమశిక్షణతో పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు.

**సేవా పథకాలు అందుకున్న వారు వీరే..**

వై.కృష్ణారెడ్డి ఏఅర్ హెడ్ కానిస్టేబుల్ ఉత్తమ సేవా పథకం, ఏ.హనుమంతరెడ్డి ఎస్‌బి ఎఎస్ఐ సేవా పథకం, నాగేశ్వరరావు ఎఎస్ఐ ములుగు సేవా పథకం, ఎన్.తిరుపతిరెడ్డి హెడ్ కానిస్టేబుల్ త్రీ టౌన్ సేవా పథకం, ఎన్.వెంకట్‌రెడ్డి కానిస్టేబుల్ గజ్వేల్ ట్రాఫిక్ సేవా పథకం అందుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, రిజర్వు సీఐ రాజేష్, పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నర్సాపూర్ జూన్ 3. ప్రభాతవార్త :** నేడు మంగళవారం నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి కళాశాలలో, గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న మెదక్ పార్లమెంట్ ఎన్నిక లోఓట్ల లెక్కింపు లో బాగంగా కౌంటింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్బంగా బివిఆర్ఐటి లోని కౌంటింగ్ కేంద్రాలను ఒక్కోగదని కౌంటింగ్ కౌంటర్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బందిని కౌంటింగ్ లెక్కింపు ప్రక్రియను ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఈ ఓట్ల లెక్కింపులో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు బందోబస్తు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు నర్సాపూర్‌లో జరిగే మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పటిష్టవంతంగా చేయాలని కౌంటింగ్ ఏజెంట్లకు అధికారలకు అన్ని వసతులుకల్పించాలని అన్నారు. ఈమేరకు ఈ ఎన్నికల లెక్కింపును ఎలాంటి అవక తవకులులేకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఈ మేరకు మంగళవారం ఉదయం 8 గంటల నుండి ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల తహశీల్దార్ కమలాద్రి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఆర్టీసీ అధికారులు

### గంటల తరబడి బస్టాండ్‌లో కూర్చోవాల్సిన పరిస్థితి

**బంట్వారం, జూన్03 (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ సరైన సమయపాలన పాటించడం లేదని మండల కేంద్రానికి చెందిన మైనారిటీ నాయకుడు ఖైరతా మియా పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... తాండూరు బస్ డిపోకు చెందిన డిఎం బస్సు సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తమ గ్రామానికి తాండూరు నుండి బంట్వారం-జహీరాబాద్ వెళ్లే బస్సు సర్వీస్ ప్రతిరోజూ రెండు పర్యాయాలు నడుస్తుంది అన్నారు. అయితే ఈ బస్సును ప్రతిరోజు నడపడం లేదని చెప్పారు. ఒకరోజు వచ్చిందంటే మరొక రోజు రాకుండా ఉంటుందని, దీంతో ప్రతిరోజు వివిధ ప్రాం తాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఆదివారం ఉదయం రావాల్సిన బస్సు రాకపోవడంతో అనేక మంది ప్రయాణికులు బంట్వారం బస్టాండ్ లోని వేచి వేచి చూశారన్నారు. దీంతో గంటల తరబడి బస్టాండ్‌లో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ఆర్టిసి బస్సును నమ్ముకుని ప్రయాణిద్దామని నమ్ముకుని వచ్చిన వారికి నిరాశ మిగులుతుందని చెప్పారు. దీంతో అటు ప్రభుత్వానికి, ఇటు ఆర్టీసీకి చెడు పేరు తెస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విషయంలో డిపో మేనేజర్ గారికి మాట్లా డితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన సమాధానం ఇవ్వడం లేదని దీని పై వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పటికైనా తాండూరు డిపో మేనేజర్ స్పందించి ఈ బస్ సర్వీస్‌ను ప్రతిరోజు రెండు ట్రిప్పులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోర్కారు.


బాధితుడకి ఆర్థిక సాయం అందజేస్తున్న ఆపరేటర్లు

## తలకొండపల్లి ఆపరేటర్ల ఔదార్యం

### విద్యుత్ షాక్‌కు గురైన బాధితునికి రూ.26 వేల సాయం

**తలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలోని వెల్జాల్ గ్రామ శివారు ప్రాంతంలో గత వారం రోజుల క్రితం కేబుల్ నెట్వర్క్‌పై కేబుల్ స్ప్లైసర్‌గా పని చేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభంపైకి ఎక్కిన సమయంలో కరెంట్ షాక్ తగిలి మన్యం అనే యువకుడికి తీవ్ర గాయా లయ్యాయి. వెంటను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. తీవ్ర గాయాపాలైన వారి కుటుంబానికి తలకొండపల్లి మండలంలోని కేబుల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆయా గ్రామాల కేబుల్ ఆపరేటర్స్ 26వేల రూపాయల ఆర్థిక సాయం బాధితుడికి అందజేశారు. గాయపడ్డ యవకునిది బాలానగర్ మండలంలోని చిన్నరేవెల్లి గ్రామానికి చెందిన యవకుడు. కానీ మన్యం జీవనోపాధి కోసం గత ఆరు సంవత్సరాలుగా తలకొండపల్లి మిడ్జిల్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో కేబుల్ నెట్వర్క్ పై విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సాయం అందించిన వారిలో వెల్జాల్ ఎమ్మెస్ ఓ ఆంజనేయులు కందుకూరు ఎమ్మెస్ ఓ ఆంజనేయులు తలకొండపల్లి మిడ్జిల్ ఆపరేటర్లు చంద్రకుమార్ రాజశేఖర్ సాయిబాబా తిరుపతయ్య గౌడ్ లక్ష్మీనారాయణ ఎండి రహీం రవి శ్రీను శ్రవణ్ కుమార్ తిరుపతయ్య మల్లేష్ అశోక్ తిరుపతయ్య గుప్తా తదితరులున్నారు.

## ఇంటి నిర్మాణం కోసం స్టీల్, సిమెంట్ అందజేత



**తలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో జంగాల చిన్న పెంటయ్యకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ తనట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు. దశరథ రవికుమార్ నర్సింహా వెంకటేష్‌యా దవ్ రాములు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్, జూన్ 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఢిల్లీ శ్రీను కుటుంబాన్ని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీ శ్రీను మృతి చెందాడన్న విషయం తెలియడంతో సోమవారం వెంటనే శ్రీను ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ రూ. 2 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్, నాయకులు లాయక్ అలీ, మహేష్, యాదయ్య, వెంకటేష్, కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


మైసిగండి మైసమ్మ ఆలయంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

**కడ్తాల్,జూన్ 03 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవాలయాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించి అమ్మవారి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అమ్మవారి దయతో అందరు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని తెలిపా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, నాయకులు కాలే మల్లయ్య, జైపాల్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నరెందర్, వినోద్, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, రఘు, కొండల్, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, రమేష్‌నాయక్, మల్లేష్,కిషన్, యాదయ్య, భరత్, ఎస్సీ సెల్ పర్షపాకుల శేఖర్, బిసి సెల్ సైదులు, నాగిల్ల శివ,మల్లేష్, ఇమ్రాన్ బాబా, ఎన్ఎస్‌యుఐ శ్రీను నాయక్, మహేష్, రాహుల్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన చిన్ననాటి గురువు



**కేశంపేట, జూన్ 3 ప్రభాతవార్త:** సమాజంలో పోలీసు వృత్తి అత్యంత బాధ్యతాయుతమైందని కేశంపేట ఎస్సై కుప్పగిరి లింగం అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామరవీందర్‌రెడ్డి కేశంపేట ఎస్ఐగా పని చేస్తున్న లింగంను సోమవారం కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో కలుసుకుని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠాలు చెప్పిన శిష్యులు సమాజంలో ఉన్నత స్థాయిలో కనిపించినప్పుడు ఆ గురువులకు అత్యంత సంతోషకరమైన టువంటి సందర్భం మరొకటి లేదని చెప్పారు. ఈ సందర్భంగా గురువైన డాక్టర్ రవీందర్‌రెడ్డి వెళ్లి సంతోషంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ తనకు చదువు చెప్పిన గురువు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి



**తలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** పడకల్ గ్రామంలోని సోమవారం ఓంశ్రీ సాయి ట్రేడర్స్ మరియు శివ ట్రేడర్స్ శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ విత్తన షాపులను తనిఖీ చేయడం జరి గింది. రైతులకు నాణ్యమైన విత్తనాలను అం దుబాటులో ఉంచాలని మరియు విత్తనాలు విక్రయించేటప్పుడు రసీదు కచ్చితంగా ఇవ్వా లని స్టాక్ బోర్డు బిల్ బుక్ ఇన్వాయిస్ స్టార్ట్ రిజిస్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు డీలర్లు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు: ఏడీఏ రాజారత్నం

**కొందుర్గు, జూన్ 3, (ప్రభాతవార్త) :** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజారత్నం డీలర్లను హెచ్చరించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖలతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కంపెనీల విత్తనాలు ప్యాకెట్లను పరిశీలించారు. బిల్లుపుస్తకాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేని విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. విత్తనాలు నాటిన తర్వాత ఖాళీ ప్యాకెట్లను పంట దిగుబడి వచ్చే వరకు జాగ్రత్తగా భద్రపర్చాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ శిరీష, ఆర్ఐ శివకుమార్, సబ్ ఇన్స్‌స్పెక్టర్ జె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి గెలుపుతో రాష్ట్ర వ్యాప్త గుర్తింపు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, అభిమానులతో కలిసి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

**షాద్‌నగర్, జూన్ 3, (ప్రభాతవార్త) :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నవీన్‌రెడ్డి ఒక్క గెలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. కష్టకాలంలో ఉన్న పార్టీకి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన రోజే గెలుపు రుచి తగలడంతో నవీన్‌రెడ్డి పేరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశమైంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాకలో... బీఆర్ఎస్ తడాఖా... చూపిందని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాడిన తరువాత మొట్ట మొదటి ఎన్నికల్లోనే ఆ పార్టీకి అపజయం కావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో నూతనోత్సహం వచ్చినట్లు అయిందని పలువురు నాయకులు వాపోతున్నారు. ఏదిఏమైనా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొని అందరి చేత ఔరా అనిపించడం విశేషం.

### నాణ్యమైన ఎరువులు, విత్తనాలను విక్రయించాలి : ఏఓ అనురాధ

**బొంరాస్‌పేట్,జూన్3,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి అనురాధ,ఎస్ఐ రాహుఫ్ ఉమ్మడి మండల పరిధిలోని ఎరువులు, విత్తనాల దుకాణాదారులు రైతులకు నాణ్యమైన ఎరు వులు,విత్తనాలను విక్రయించాలని యాజమానులకు సూచించారు.బాపల్లితాండ,నాగిరెడ్డిపల్లి, తుంకిమెట్ల,బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాలను పరిశీలించారు. విత్తనాలు,ఎరువులకు సంబంధించిన అమ్మకం కొనుగోలు స్టాక్ రిజిస్టర్ల వారు పరిశీలించారు.రైతులకు విత్తనాలకు సంబంధించిన బిల్లులను తప్పకుండా అందించాలి.సంచులలో ఉండే లూజ్ విత్తనాలను రైతులకు అమ్మినట్లు తెలిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు కూడా విత్తనాల కొనుగోలులో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## తుంకిమెట్లలో బస్సుషెల్టర్ నిర్మించండి

**బొంరాస్‌పేట్,జూన్3,ప్రభాతవార్త :** హైదారాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఉన్న తుంకిమెట్ల గ్రామంలో ప్రయాణికుల కోసం ఒక బస్సు షెల్టర్‌ను నిర్మించాలని గ్రామయువకులు,పట్లోళ్ళ రాఘవేందర్‌రెడ్డి కోరారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తుంకిమెట్ల గ్రామం నుండి వివిధ ప్రాంతాలకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణికులు తమ ప్రయాణాలను కొనసాగిస్తుంటారు. ఇలాంటి సమయంలో కూర్చునేందుకు బస్సు షెల్టర్ లేకపోవడంతో ఎండకు,వానకు రోడ్డుపైన గంటల తరబడి నిలబడి అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని ఇప్పటికై ఉన్నత అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులులేకుండా బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు.అ శేఖరాచారి,వెంకట్‌రాములు,శ్రీనివాస్‌రావు,మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కొర్రెములకు ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలు అందించడం హర్షణీయం: ఎంపీటీసీ

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 3, ప్రభాత వార్త:** కొర్రెముల గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు పునఃప్రారంభించడం హర్షం వ్యక్తం చేస్తున్నామని ఎంపీటీసీ బోద్దువినోదనాగార్జున అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెములలో సోమవారం చెంగిచెర్ల ఆర్టీసీ డిపో వారు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను డిపో మేనేజర్ కవితతో కలిసి గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామానికి గతంలో రాకపోకలు సాగించిన ఆర్టీసీ బస్సులు ఆదాయలేమి కారణంగా నిలిపివేశారని అన్నారు. తిరిగి చెంగిచెర్ల ఆర్టీసీ డిపో వారు కొర్రెముల నుండి సికింద్రాబాద్, కోఠి రూట్లలో నాలుగు బస్సులు దాదాపు 20 ట్రిప్పులు రాకపోకలు సాగించడం పట్ల ఆర్టీసీవారికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంపీటీసీ తెలిపారు. ఆర్టీసీ బస్సులు ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న ఉచిత బస్ సేవలను సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలుతో పాటు స్థానిక నాయకులు పల్లె బాబురావు, తరుణి మహేంద్రాచారీ, గుమ్మడివెల్లి బాస్కర్, దయ్యాల ఆంజనేయులు, మాటూరి రవి, ఉడుగుల సత్యానారాయణ, కొప్పుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంఘటితమైనప్పుడే సమస్యల పరిష్కారం

### -భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్


భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నాయకులు

**షాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** రైతు సమస్యలు పరిష్కారానికి అందరూ సంఘటితం కావాలని భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్ రైతువేదికలో భారతీయ కిసాన్ సంఘం రైతు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులందరూ పార్టీలకతీతంగా ఏకమైనప్పుడే తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు వీలుంటుందన్నారు. షాబాద్ మండలంలో భారతీయ కిసాన్ సంఘం పటిష్టంగా ఉందని, రైతు సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ముందుంటుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవంతో, తక్కువ ధరలకే రైతులు మిల్లర్లకు అమ్ముకుని నష్టపోయారన్నారు.

### బీటీ పత్తి సాగు చేయడం నేరం....

బీటీ పత్తి సాగు చేయడం నేరమని మండల వ్యవసాయాధికారి వెంకటేశం తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... గత సంవత్సరం మండలంలో బీటీ పత్తి సాగుచేసిన రైతులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అలాగే విత్తనాలు అమ్మే డీలర్ సైతం ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో సోనిశ్రీ, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు చంద్రబాబు, ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం


మృతుడి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

**కడ్తాల్, జూన్ 03 ప్రభాతవార్త :** కడ్తాల్ పట్టణ కేంద్రంలోని బిసి కాలనీలో 5వ వార్డుకు చెందిన ఢిల్లీ శ్రీను ముదిరాజ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించిన నేపథ్యంలో మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యానిస్తూ ఆర్థిక సహాయంలో భాగంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం రంగారెడ్డి జిల్లా ఎంపిటిసి ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మృతుడి కీ.శే. ఢిల్లీ శ్రీను ముదిరాజ్ చిన్న వయసులోనే తుదిశ్వాస విడవడం బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని, ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కుటుంబ సభ్యులందరికి మనోధైర్యం చెబుతూ అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. అలాగే మీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ ఉంటుందని ప్రభుత్వ పరంగా కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, కేశని బుచ్చయ్య, పిప్పళ్ల యాదయ్య, క్యామ శేఖర్, మిగడి జంగయ్య, చెన్నమోని కృష్ణ, బాలరాజు, వెంకటేష్, బాలయ్య, క్యామ రాజేష్, బోళ్లశ్రీను, బోసు రవి, శ్రీకాంత్, మహేష్, సురేష్, భానుకిరణ్, నరేష్, శ్రీశైలం, మణికిరణ్, కులపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఎస్సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు సన్మానం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రంలో కూకట్పల్లిలో తెలంగాణ గ్యాస్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అక్బర్‌పేటభూంపల్లి మండలానికి చెందిన రాష్ట్ర ఎస్సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం శాలువతో సత్కరించారు. వీరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్ల సభ్యులు ఉన్నారు.



## జోగులాంబను దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

### అమ్మవారి దీవెనలు అందుకున్న జననేనకుడు

**నందిగామ,జూన్ 3 ప్రభాతవార్త:** సంచలనాత్మక రాజకీయాలకు తెరలేపడంతో అపర చాణక్యుడుగా పేరొందిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగారకుంట నవీన్ కుమార్‌రెడ్డి లక్ష్మిదంపతులు అలంపూర్ జోగులాంబ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ జగత్‌జనని లోకమాత ఆది పరాశక్తి అమ్మవారి ఆశీస్సులు అభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కరువు జిల్లాగా వలసల జిల్లాగా ఆకలి కేకల నిరుద్యోగ జిల్లాగా పేరుగాంచిన వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురవాలని అందరికీ సంపూర్ణ ఆరోగ్యంతోపాటు సిరిసంపదలు సుఖసంతో షాలు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట బిఆర్ఎస్ యువ నాయకులు తుప్పర రవి, శివాచారి సాగర్ రమేష్ గౌడ్ గణేష్ గౌడ్‌తోపాటు కుటుంబ సభ్యులు నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి విరాళం


ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గుప్తాకు చెక్కును అందజేస్తున్న డిసిసిబి చైర్మన్ సత్తయ్య

**యాచారం జూన్3,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి యంజాల వాస్తవ్యులు జిల్లా సహకార సంఘం చైర్మన్ కొత్త కర్మ సత్తయ్య గౌడ్ ఐదు లక్షల 11వేల 113 రూపాయలు విరాళంగా సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆలయాల పునర్ నిర్మాణంతో గ్రామాలలో ప్రకృతి వైపరీత్యాలు రాకుండా సిరిసంపదలు కలుగుతాయని మానవ సమగ్ర అభివృద్ధి పథంలో నడుస్తారని ఆధ్యాత్మిక చింతనతో ఎంతో మెరుగైన వృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక చింతనతో మనోవికాసం కలుగుతుందన్నారు.మొండి గౌరెల్లి లక్ష్మీనరసింహ స్వావమి ఎంతో శ్రేష్టమైన నమ్మకం గల కోరిన మొక్కలు తీర్చే దేవుడని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధిహామీ పనుల్లో బయటపడ్డ పురాతన విగ్రహం


తవ్వకాల్లో వెలువడిన పురాతన విగ్రహం

**యాచారం జూన్3,ప్రభాతవార్త :** మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా భూవమి చదును చేస్తున్నప్పుడు పురాతన విగ్రహం లభమైన సంఘటన యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి రెవెన్యూలో గల భూమిలో అతిపూరతనమైన విగ్రహం సోమవారం లభిమైనది. స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం...మండల పరిధిలోని నల్లవెల్లి బుగ్గ గుట్ట శ్రీ రామచంద్ర ఆలయం సమీపంలో గల వ్యవసాయ పొలంలో మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాలలో భూమి చదును చేస్తుండగా విగ్రహలు లభమైనట్లు పేర్కొన్నారు.కొందరు శ్రీరామచంద్రుని విగ్రహం అని మరికొందరు అమ్మవారి సంబంధించినదని పేర్కొన్నారు.స్థానికులు తహసీల్దార్ కార్యాలయంలో రెవె న్యూ ఆఫీసర్లకు తెలియజేయగా వారు సంబంధిత పురావస్తు శాఖ వారికి సమా చారం ఇచ్చినట్లు తెలిపారు.దీంతో గ్రామంలో ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా విచ్చేసి విగ్రహాన్ని తిలకించి వెళ్లన్నారు,మరికొందరు మరికొందరు పూజలు కూడా చేస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్,జూన్ 3ప్రభాతవార్త** అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారికి సోమవారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్(ఎల్ఓసీ) చెక్కులను ఆయన అందజేశారు.కొడంగల్ మండలంలోని బూల్కాపూర్ గ్రామానికి చెందిన అనిశమ్మ కుటుంబ సభ్యులకు రూ.2,80,000,అలాగే కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన భీంరెడ్డి కుటుంబ సభ్యులకు రూ.1,30,000,కోస్గీ పట్టణానికి చెందిన ఇమ్రాన్ బంధువులు షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులకు రూ.1,15,000 ఎల్ఓసీని అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలకు కార్పోరేట్ స్థాయిలో వూద్యం అందించాలనే సుద్దేశ్యంతో సీఎం రేవంత్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**దుబ్బాక, జూన్ 3, ప్రభాతవార్త:** గుర్తు తెలియని ద్విచక్ర వాహనం సైకిల్‌ని ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక పట్టణంలో లచ్చపేట వార్డులో సోమవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఇదే వార్డుకి చెందిన గూడూరి గంగయ్య(65) రెండు పడకల ఇండ్లలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఉండేవాడు. కూలీ పని చేసుకుంటు కుటుంబాన్ని పోషించేవాడు. కూలీ పని నిమ్మితం లచ్చపేటలోని రెండు పడకల ఇండ్ల నుండి ప్రధాన రహదారిపైకి వెలుతున్న క్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ నుండి దుబ్బాకకు వస్తున్న ద్విచక్ర వాహనం అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి సైకిల్‌ని ఢీ కొట్టడంతో రోడ్డుపై గంగయ్య పడిపోయాడు. తలకు తీవ్రంగా గాయం కావడంతో ఇట్టి విషయం గమనించిన స్థానికులు గంగయ్యను దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షించగా గంగయ్య మృతి చెందదాని తెలిపారు. ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం ఆపకుండా తప్పించుకుని పారిపోయాడని తెలిపారు. మృతుని భార్య శివకన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## రామలింగారెడ్డి సతీమణీ సోలిపేట సుజాతకు సన్మానం

**దుబ్బాక, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఉద్యమకారులను సన్మానించాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నిర్ణయం మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దివంగత మహా నేత స్వర్గీయ దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డిని స్మరించుకుంటూ తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకుంటు రామలింగా రెడ్డి సతీమణీ సోలిపేట సుజాత రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు కలసి శాలువాతో సన్మాంచారు. వీరితోపాటు ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులను, పలువురు ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సోలిపేట సుజాతను సన్మానిస్తు దృశ్యం



గోల్కొండలో శిక్షణ పూర్తిచేసుకున్న అగ్నివీర్ విన్యాసాలు

# ఎన్నికల కౌంటింగ్.. బెట్టింగుల జోరు...!

◆ లోక్‌సభ అభ్యర్థుల గెలుపోటములపై అంచనా ◆ ఏపి ఫలితాలపైనా పందెం కాస్తున్న నగరవాసులు



హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త
బెట్టింగ్, బుకీలు అనే మాటలు క్రికెట్ పోటీల సమయంలో తరచుగా వినబడుతుంటాయి. క్రికెట్ పోటీలపై కాసే బెట్టింగ్‌లలో ప్రపంచ వ్యాప్తంగా కోట్లు చేతులు మారుతుంటాయి. కానీ ప్రస్తుతం లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్ శాసనసభఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారు..? ఎక్కడెక్కడ ఎవరు గెలుస్తారు..? ఏపీలో కాబోయో ముఖ్యమంత్రి ఎవరంటూ బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. ఇలా హాట్ సీట్లపై బెట్టింగ్‌లు కట్టిస్తూ కమీషన్లు గుంజుకుంటున్నారు బెట్టింగ్ రాయుళ్లు. ఈసారి ఎన్నికలు హోరాహోరీగా సాగడంతో ఇటు తెలంగాణలో, ఆటు ఏపీలో బెట్టింగ్‌ల జోరు పెరిగింది. తెలంగాణలో ప్రధాన పార్టీల నుండి ప్రముఖులు పోటీ చేస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాలు హాట్ సీట్లుగా మారాయి. ఆయాస్థానాల్లో అభ్యర్థుల గెలుపోటములపై స్థానికంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భారీ మొత్తంలో బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.

లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభంకానున్నాయి. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఎవరి విజయంపైనా విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు పోలింగ్ సరళి, ఎగ్జిట్ పోల్స్‌పై అంచనాలు వేస్తున్నారు. ఎక్కడ పరిస్థితులు అనుకూలించాయో..ఎక్కడ ప్రతికూలంగా మారాయో వారు మథనపడుతున్నారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ చూస్తూ.. ఫాలోవర్లతో విశ్లేషిస్తూ.. ఎన్నికలపై బెట్టింగ్ దందా జోరుగా సాగుతోంది. ఏ సీజన్ అయినా క్యాష్ చేసుకునే బెట్టింగ్ రాయుళ్లు.. ఇప్పుడు లోక్‌సభతో పాటు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలపై పడ్డారు. ఇప్పటికే రూ.2,500 కోట్లకుపైగా దందా సాగినట్లు సమాచారం. జూన్ 1న సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ తర్వాత నుండి ఫలితాలు వెలువడే జూన్ 4వ తేదీ వరకు బెట్టింగ్ దందా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల ఫలితాలపై నగరంలో జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఒక పార్టీ గెలుపుపై రెట్టింపు పందేలు జరుగుతున్నాయి.అంటే ఆ పార్టీపై రూ. లక్ష కాస్తే అవతలవాళ్లు రూ.2లక్షలు ఇవ్వాలన్న మాట. మంగళవారం కౌంటింగ్ జరిగేంతవరకు బెట్టింగ్‌లు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. బిజెపి హ్యాట్రిక్ కొడుతుందా? అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే ఊపుతో కొనసాగుతుందా? అంటూ భారీగా పందెం కాస్తున్నారు. మరోవైపు, మేడ్చల్‌లో గెలిచేది ఈటల రాజేందరా? సికింద్రాబాద్‌లో విజయం కిషన్‌రెడ్డి వరిస్తుందా? పద్మారావు-దానం నాగేందర్‌ల వైపు జనం మొగ్గుచూపుతారా? చేవెళ్లలో పరిస్థితి ఏంటి? ఆంధ్రప్రదేశ్‌లో కూటమీ విజయం సాధిస్తుందా? వైఎస్ జగన్, నారా చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్, లోకేష్‌ల మెజార్టీ ఎంత ఉండొచ్చు? ఇలా అనేక రకాలుగా బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంతో పాటు టాప్ లీడర్ల గెలుపు, ఓటమిలపై కూడా అభ్యర్థుల వారీగా ఒకటికి మూడు రెట్లే ఇస్తాం ఒకటికి రెట్టింపు ఇస్తామంటూ పందెం కాస్తున్నారు బెట్టింగ్ రాయుళ్లు.నగరంలో బెట్టింగ్ నిర్వహిస్తే పట్టుబడే అవకాశం ఉందని గుర్తించిన బుకీలు..ఇతర ప్రాంతాల నుంచి దందా సాగిస్తున్నట్లు సమాచారం. పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల పనుల్లో బిజీగా ఉండటంతో వీటిపై దృష్టి సారించ లేకపోతున్నారు. ఇదే అదునుగా బెట్టింగ్ రాయుళ్లు విజృంభిస్తున్నారు.



# టిక్..టిక్...టిక్

✱ మరి కొద్దిగంటల్లో తేలనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు
✱ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించనున్న అధికారులు
✱ మొదటగా పోస్టల్ బ్యాలెట్ ..తర్వాత ఈవిఎంల లెక్కింపు

హైదరాబాద్, జూన్ 3,ప్రభాతవార్త:
లోక్‌సభ ఎన్నికల ఫలితాల విడుదలకు కౌంట్ డౌన్ మొదలైంది. మరికొద్ది గంటల్లో ఈవిఎంలలో నిక్షిప్తమైనఉన్న అభ్యర్థుల భవితవ్యం బయటపడనుంది. గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరితోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు వెలుబడనున్నాయి. నేటి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైన సాయంత్రం వరకు కొనసాగనుంది. మొదటగా బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. ఆ వెంటనే ఈవిఎంల లెక్కిపు సాగుతుంది. దాదాపు అన్ని కేంద్రాల్లో సిసి కెమెరాల పహారాలో కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. అభ్యర్థుల గెలుపు, ఓటముల ప్రకటన తర్వాత ఆర్‌వో గెలిచిన అభ్యర్థికి సర్టిఫికేట్ అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని 13 ప్రాంతాల్లో 16 హాల్స్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేశామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. ఈమేరకు సోమవారం యూసఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూడుచోట్ల పోస్టల్ బ్యాలెట్లను ల్కెస్తామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 15టేబుళ్ల ఏర్పాటు చేశామని జూబ్లీహిల్స్ లో 20టేబుళ్ల, యాకుత్‌పురాలో 24 రౌండ్లలో, చార్మినార్ నియోజక వర్గంలో 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇక కంటోన్మెంట్ ఉప ఎన్నికల ఓట్లను 17రౌండ్లలో లెక్కిస్తామని చెప్పారు.

**ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇలా ..**

మొదటగా ఈవిఎం స్ట్రాంగ్‌రూంను పరిశీలకుడు, ఆర్‌వో, ఓఆర్‌వో, అభ్యర్థుల సమక్షంలో లాగ్‌బుక్‌లో ఎంట్రీ చేసిన తర్వాత తాళానికి ఉన్న సీల్‌ను అభ్యర్థుల సమక్షంలో తెరుస్తారు. అక్కడి నుంచి ఏజెంట్ల సమక్షంలో టేబుళ్లపై ఈవిఎంలను సిద్ధం చేస్తారు. ఈమొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ జరుగుతుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961లోని రూల్ 54ఏలో వివరించిన విధంగా తొలుత రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమైన 30 నిమిషాల తర్వాత ఈవిఎంలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కిస్తారు. నియోజక వర్గంలో పోస్టల్ బ్యాలెట్ లేకపోతే మొదటి నుంచే ఈవిఎంలోని ఓట్లను లెక్కిస్తారు. కౌంటింగ్ ప్రారంభించిన తర్వాత ఎవరూ కేంద్రం నుంచి బయటకు వెళ్లకూడదు. ఎన్నికల ఫలితాలు అధికారికంగా ప్రకటించిన తర్వాతే బయటకు వెళ్లడానికి అనుమతిస్తారు.

**హైదరాబాద్ పార్లమెంట్ కౌంటింగ్ సెంటర్లు**

హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఏడు నియోజక వర్గాల్లో అసెంబ్లీల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్వాన్ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు–మాసబ్‌ట్యాంక్‌లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, గోషామహల్ -కోటి ఉమెన్స్ కాలేజీ, చార్మినార్--కమలానెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీ ఫర్ ఉమెన్(ఎగ్జిబిషన్‌గ్రౌండ్), చంద్రాయణ గుట్ట -నిజాం కాలేజీ లైబ్రరీ హాల్ (బషీర్‌బాగ్), యాకత్‌పురా -ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజని నాయుడు వనితా మహవిద్యాలయం, బహదూర్ పురా -అరోరా లీగల్ సైన్స్ అకాడమీ (బండ్ల గూడ), మలక్‌పేట్ -అంబర్‌పేట్ జిహెచ్‌ఎంసి ఇండోర్‌స్టేడియంలో జరగనున్నాయి.

**సికింద్రాబాద్...**

సికింద్రబాద్ పార్లమెంట్ స్థానంలోని ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు దోమల్‌గూడలోని ఏవీ కాలేజీలో జరగనుంది. అలాగే అంబర్‌పేట్–నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకట్‌రామిరెడ్డి కాలేజ్ ఫర్ ఉమెన్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ రెండు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు – యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. అలాగే సనత్‌నగర్–ఓయూ కామర్స్ కాలేజీ, నాంపల్లి – మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్‌ఆర్ట్ కాలేజీలో జరగనుంది. సికింద్రాబాద్ -ప్రొఫెసర్ జి.రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యూకేషన్ (ఓయూ)లో జరగనుంది.

# ఆంక్షలు, భద్రతా చర్యల మధ్య ఎన్నికల కౌంటింగ్

ఎలెక్షన్ రిజల్ట్ సందర్భంగా 144 సెక్షన్
ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న పోలీసులు
సందర్భానుసారంగా ట్రాఫిక్ మళ్లింపులు



హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలవుతున్న సందర్భంగా శాంతి భద్రతలకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ఈరోజు నగర పరిధిలో వివిధ ప్రాంతాలలోని కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలుపరుస్తున్నట్లు రాచకొండ కమీషనర్ తరుణ్ జోషీ ప్రకటించారు. ఓట్ల కౌంటింగ్, ఫలితాల విడుదల ప్రక్రియలకుగానూ 4, 5 తేదీలలో కట్టుదిట్టమైన ఆంక్షలు, భద్రతా చర్యలు అమలులులో ఉంటాయని తెలుపుతూ, ఈ మేరకు అధికారిక ఉత్తరువు విడుదల చేశారు. దీంతో నగరంలో పోలీసు బృందాలు అప్రమత్తమయ్యాయి. నగర పరిధిలో ముషీరాబాద్,చాంద్రాయణగుట్ట, అంబర్ పేట, మలక్‌పేట, సనత్‌నగర్, సికింద్రాబాద్, గోశామహల్, చార్మినార్, యాకుత్ పురం, కార్వాన్, నాంపల్లి, బహదూర్‌పురా,పొట్టి శ్రీరాములు నగర్, జూబ్లీహిల్స్, కంటోన్ మెంట్ ప్రాంతాలలో ఓట్ల కౌంటింగ్ కేంద్రాలున్నాయని, వీటితో కలిపి రాజధానిలో హైదరాబాద్,సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవేళ్ళ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 19 కౌంటింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. కౌంటింగ్ రోజు ఈ 19 కేంద్రాల వద్దా దాదాపు 10 వేల మందికి పైగా పోలీసులు బందోబస్తు కల్పిస్తున్నారనీ, ఒకేచోట ఉన్న కొన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద వెయ్యికి పైగా పోలీసులు గస్తీ కాస్తారని తెలిపారు. పోలీసు అధికారులు, హోం గార్డులతో పాటు మిలట్రీ, పారా మిలట్రీ దళాలు కూడా డ్యూటీలో ఉండనున్నారు. కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికల సంఘం జారీ చేసిన పాసులు ఉన్న సిబ్బంది, వివిధ పార్టీల ఏజెంట్లు, మీడియా ప్రతినిధులను మాత్రమే అనుమతిస్తామన్నారు. ఓట్ల కౌంటింగ్ సెంటర్లకు వచ్చే సంబంధిత అధికారులు నిర్ధేశించిన చోట మాత్రమే వాహనాలను పార్క్ చేయాలని,అందుకుగానూ ప్రత్యేక పార్కింగ్ లాట్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ జరిగే రోజు రాచకొండ కమీషనరేట్ పరిధిలోని ఓట్ల కౌంటింగ్ సెంటర్లకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంక్షలలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 500 మీటర్ల వరకూ గుంపులుగా జనాలు తిరగకుండా, ఎటువంటి అసాంఘిక చర్యలకూ, అల్లర్లకూ పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలకు 1కిలోమీటర్ దూరంలో పెద్దఎత్తున జనంతో సభలు, సమావేశాలు నిర్వహించడం కానీ, రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేయడం గాని చేయకుండా పలువురు నేతలనూ, అసాంఘిక శక్తులనూ ముందుగానే కట్టడి చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా ఎక్కడా షామియానాలు, టెంట్లు కనబడకుండా చేయమని పోలీసు బృందాలను ఆదేశించినట్లు పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రాల చుట్టుపక్కల ఐదుగురు కంటే ఎక్కువ మంది గనుక ఉన్నా, టమాటాల వంటి కూరగాయలు, విసరడానికి కోడిగుడ్లు, కర్రలు, జెండాలు, లాఠీలు, తుపాకులు, కత్తులు, ఇనపరాడ్లు, కంకర రాళ్లు, ఇటుకలు, బాంబులు, యాసిడ్ బాటిళ్లు, పెప్పర్ స్ప్రేలు తదితర మారణాయుధాలు ఎవరి దగ్గరైనా ఉన్నా, వారిని తక్షణమే అరెస్ట్ చేస్తామన్నారు. అంతేకాకుండా ఫలితాల రోజు నగరంలోని లిక్కర్ షాపులు, స్టార్‌హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్బులు తదితర మద్య విక్రయశాలలను బందు ప్రకటించినట్లు కమిషనర్ తెలిపారు. లిక్కర్ లైసెన్స్ కలిగి ఉన్న వివిధ హోటల్ వ్యాపారులకు మద్యం విక్రయాలకు అనుమతి లేదన్నారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన అనంతరం, అల్లర్లను అడ్డుకునే నేపథ్యంలో రాజకీయ నాయకుల కటౌట్లకు, ఫొటోలకూ పాలాభిషేకాలు చేయకుండా, కుల మతాలపై ప్రభావితం చేసే వివిధ సింబళ్ళతో, నినాదాలతో ప్లకార్డుల ఊరేగింపులు జరగకుండా కట్టుదిట్టమైన నియమం విధించారు. దానితో పాటు డీజే పాటలను, రాజకీయ పాటలను ప్లే చేసే సౌండ్ సిస్టమ్‌లు, మైకులు ఎక్కడా కనబడకుండా,అరుపులు, కేరింతలతో జనాల కోలాహలాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా టపాసులను నిషేదించారు. ఏ పార్టీ అభిమానులు గానీ, కార్య కర్తలు గానీ రోడ్ల మీద, జనసంచారం ఉన్నచోట ఎటువంటి పేలుడుపదార్థాలు పేల్చడం గానీ, ప్రజలపై టపాసులు విసరడం గానీ చేయకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసు శాఖ ప్రకటించింది. ఓట్ల కౌంటింగ్ కేంద్రాల సమీపంలో ట్రాఫిక్‌ని భద్రతా చర్యల దృష్ట్యా మళ్లించడం జరుగుతుందని, ఆ వివరాలు వివిధ సామాజిక మాధ్యమాలతో పాటు, రేడియోలోనూ, వార్తల్లోనూ, ట్రాఫిక్ లైవ్ యాప్‌లోనూ సందర్భానుసారంగా తెలుపుతామని అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. నియమ నిభందనలు అమలు పరిచే విషయంలో అందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజల శాంతి భద్రతలకు ఎవరడ్డొచ్చినా వారిని దండించే విధంగా చర్యలు చేపట్టారు. ఆంక్షలు ఉల్లంఘించిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుని శిక్షిస్తామని పోలీసులు హెచ్చరించారు.

## సాహిత్య, సంగీత రంగంలో కృషి చేసిన వ్యక్తి రవీంద్రబాబు

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని 'కళాభారతిన సిటీ కల్చరల్ కేంద్రంలో కవిశ్రేష్ట, మధుర గాయకుడు రవీంద్రబాబు అరవా రచించిన 'రవి కిరణాలు', 'గద్వాల సోమన్న' రచించిన 'చిలుక పలుకులు'(50వ సంపుటి), స్వతగాలు(51 సంపుటి), జ్ఞాపకాల దొంతరలు(52వ సంపుటి) పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. ఇదే సందర్భంగా ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ విశ్వవిద్యాలయం నుంచి రవీంద్రబాబు అరవా కు సాహిత్యం, గానం, సమాజిక సేవా రంగంల్లో విశేష ప్రతిభకనబర్చినందుకు గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న సందర్భంగా అభినందించారు. గనులు, భుగర్భశాఖ రిటైర్డ్ డైరెక్టర్, నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ గ్రంథాలను సుప్రసిద్ద కవి, కళారత్న బిక్కికృష్ణ సమీక్షించగా, ముఖ్యఅతిథిగా క్రియేటివ్ రైటర్ డాక్టర్ ఆటపాటి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా కార్యక్రమంలో సాహిత్య పోషకులు ఏఎల్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వీడీ.రాజగోపాల్ రాసిన తెలంగాణపాటను రవీంద్రబాబు అద్భుతంగా గానం నుంచి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవిసమ్మేళనంలో కవులు పాల్గొని తమతమ అమూల్యమైన కవితలను వినిపించారు.

## మామ, బావమరిదిపై కత్తితో దాడి

అత్తాపూర్ జూన్ 3, ప్రబాతవార్త : మామ, బావమరిదిపై ఒక వ్యక్తి కత్తి తో దాడిచేసిన ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడి లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... కుటుంబ కలహాలతో అబ్దుల్లా తన మామ, బావమరిదిపై మటన్ కత్తితో విచక్షణారహితంగా దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కోపోద్రిక్తులైన స్థానికులు అబ్దుల్లాను చితకబాది పోలీసులకు అప్పగించారు. దాడిలో గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రమణాచారి గౌరీశంకర్, గోవిందదాసు తదితరులు

## భగవంతుడు ఎవరిపై ఎప్పుడు కరుణిస్తాడో తెలియదు

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి రమణాచారి

రవీంద్రభారతి, జూన్ 3 ప్రభాతవార్త : భగవంతుడు ఎవరిపై ఎప్పుడు ఎలా కన్నేస్తాడో కరుణిస్తాడో తెలియదని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో టి.గౌరిశంకర్ సభాధ్యక్షతన గోవిందదాసు విరచిత తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దిశానిర్దేశం స్వామివారి దివ్యలీలలు పుస్తకావిష్కరణోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. అలాగే ఆత్మీయ అతిథులు ఎన్.వి. ఎస్.ఎస్.ప్రభాకర్, డా. లక్ష్మణాచార్యులు, పుల్లగూర్ల సాయిరెడ్డి(గోవిందదాసు), లలితరాణి, సురేఖ తదితరులతో కలిసి తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశం పుస్త కాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులను ఎలా కరుణిస్తాడో తెలుసుకోవడానికి 700 దివ్యలీలల ఈ పుస్తకమెంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సభకుముందు రమాప్రభ బృందంచే భజగోవిందం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కీర్తనలు ఆద్యంతం ఆహుతులను తన్మయుల్ని చేసి భక్తిమార్గంలో పయనింపజేసింది.

## అద్భుతంగా సాగిన 'జానపద గీత విహారం'

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: శోభా ఇంటర్నేషనల్ అకాడమి అధినేత్రి, గాయనీ శోభారాణి ఆధ్వర్యంలో మాష్టారు ఆశీస్సులతో 'మధుర గీతాలు' గాన కార్యక్రమం సోమవవారం రాత్రి ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని 'కళాభారతి' సిటీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్థాన గాయకులు అంబాశం శ్రీకాంత్, శ్రీనివాస్ మల్లాది, గోవింద్,కుమార్ తూములూరు, రామచంద్రరావు, మల్లికార్జునరావు, రాజేంద్రప్రసాద్, సరోజ, శ్యామల దర్శనం, ఆర్.లక్ష్మి, డాక్టర్.ఉషశ్రీ, వసుధశ్రీ, కృష్ణజ్యోత్స్న, విజయలక్ష్మి, డాక్టర్ దమ్ము రాజేశ్వరి అద్భుతంగా గానం చేశారు. అనంతరం గాయనీ గాయకులను సత్కరించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

యూసుఫ్‌గూడ, జూన్ 3, ప్రభాతవార్త : ప్రమాదంలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని లైన్స్‌క్లబ్ బంజార హిల్స్ అధ్యక్షులు లయన్ వెంకటరావు కెల్ల అన్నారు. ఆదివారం లైన్స్‌క్లబ్ బంజారాహిల్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వందమంది రక్తదానం చేయడం జరిగిందన్నారు. రీజియన్ చైర్ పర్సన్ లైన్ రోనంకి జగన్నాధం, సెక్రటరీ లైన్ ఎమ్.కైలాస్, కోశాధికారి లయన్ కె.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘరానా మోసం

అధిక వడ్డీ పేరుతో రూ. 50 కోట్లు వసూలు.. నిందితుడి అరెస్ట్



నిందితుడు నాగరాజు

బోడుప్పల్, మే జూన్ 3 (ప్రభాతవార్త): మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.50 కోట్ల ఘరానా మోసం వెలుగు చూసింది. అధిక వడ్డీ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు పేర్కొంటున్నారు. పోలీసులు కథనం ప్రకారం...రాఘవేంద్రనగర్ కాలనీలో నివసించే బాషెట్టి నాగరాజు కాలనీలో ఉండే వ్యక్తులతోపాటు చుట్టుపక్కల కాలనీల ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. రూ.10 వడ్డీ ఆశ చూపించి ఒక్కొక్కరి వద్ద రూ. 5 లక్షల నుండి 20 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు.డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతోపాటు బాధితులకు అందుబాటులోకి సైతం రాలేదు. బాధితులు నిందితుడి ఇంటిముందు ధర్నాకు దిగారు. పోలీసులు నాగరాజుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. కాలనీలో నివసించే వ్యక్తి కావడంతో నమ్మి డబ్బులు ఇచ్చామని తెలిపారు.

## ఫిలింనగర్‌లో డ్రగ్స్ పట్టివేత.. నైజీరియన్ అరెస్ట్

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: డ్రగ్స్ అమ్ముతున్న విదేశీయుడిని ఫిలింనగర్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో మాదక ద్రవ్యాల రవాణాపై దృష్టి పెట్టిన పోలీసులు, ఫిలింనగర్ ప్రాంతంలో ఒక విదేశీయుడిని అరెస్ట్ చేసి 16 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నైజీరియాకు చెందిన కాస్మోస్ ఉరఫ్ ఆండీగా పోలీసులు గుర్తించారు. నగరానికి చెందిన నలుగురు యువకులకు ఆండీ తరచూ డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలుసుకున్నారు. నిందితుడిని స్టేషన్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-డిప్యూటీ కమిషనర్ రవి కుమార్



అధికారులకు సూచనలు చేస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్

అత్తాపూర్ జూన్ 3, ప్రభాతవార్త : రానున్న వర్షాకాలం సందర్భంగా జిహెచ్‌ఎంసి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో ఇంజనీర్ల టీమ్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ... ఎక్కడెక్కడ నాలాలు ఉన్నాయో అక్కడ చెత్త పేరుకుపోకుండా సిబ్బందితో శుభ్రం చేయించాలన్నారు. వర్షాలు పడినప్పుడు ఎక్కడైన నీరు నిలిచిపోతే ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు వెంటనే స్పందించి నీరు సాఫీగా వెళ్లే విధంగా చూడాలని చెప్పారు.అదేవిధంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పురాతన భవనాలు, కాంపౌండ్ వాల్‌లను తొలిగించాలని సూచించారు. మైలార్‌దేవ్ పల్లి, బాబుల్‌రెడ్డినగర్‌లో జరిగిన సంఘటన బాధాకరమని మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారుల ఆదేశాలతో కొన్ని శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను కూల్చడం జరిగిందని, ఇంకా ఎక్కడైన ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు, పాల్గొన్నారు.

# నేడే కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక ఫలితాలు



కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్



బిఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత



బిజెపి అభ్యర్థి వంశా తిలక్

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీపడడంతో ఈ ఎన్నికల్లో తామే విజయం సాధిస్తామని ఎవరికివారే దీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా అధికార పార్టీ తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలౌతాయని ఓటర్లు అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటువేశారని, 3 వేల ఓట్ల మెజార్టీ తో విజయం సాధిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి దీమా వ్యక్తంచేశారు. అదేవిధంగా బిఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత సాయన్న గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు వచ్చిన 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, అంతకంటే రెండింతల విజయం సాధిస్తామని బిఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత వ్యక్తం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని, అందువల్ల కేంద్రంలో బిజెపి, కంటోన్మెంట్ అసెంబ్లీల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తేనే అభి వృద్ధి జరుగుతుందన్న దృడసంకల్పంతో కంటో న్మెంట్ ఓటర్లు అటు లోక్‌సభ, ఇటు అసెంబ్లీకి బిజెపికి ఓట్లువేశారని కా ంగ్రెస్, బిఆర్‌ఎస్‌లకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో ఓటర్లు నిర్ణయిచుకొని బిజెపి వైపు ఓట్లు వేశారని ఆ పార్టీ అభ్యర్థి వంశా తిలక్ వ్యక్తం చేస్తున్నారు. కంటో న్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 3 ప్రధాన పార్టీలు పోటీపడగా ఎవరికి వారే తామే విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేస్తునా న్నారు. కంటో న్మెంట్ అసెంబ్లీ సీట్‌ను ఏ పార్టీ కైవసం చేసుకుంటుందో మంగళవారం మధ్యాహ్నం వరకు తీర్పు వెలబడనుంది.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

హత్య - ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నేరేడ్‌మెట్ జూన్ 3 ప్రభాతవార్త:
ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ సందీప్‌కుమార్, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారెడ్డి కాలనీ, కౌకూర్ జవహర్‌నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తితో మృతురాలు మాధవికి (34)కు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.2021 సంవత్సరంలో మాధవి భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుండి మాధవి కొడుకులు, కూతురుతో కలిసి అమ్మమ్మ ఇంటివద్దే ఉంటున్నట్లు తెలిపారు. కొంత కాలంగా పిల్లలను వదిలేసి బలరాంనగర్‌లోని ఓ అపార్టుమెంటులోని పెంట్ హౌస్‌లో జీవనం సాగిస్తుంది. శ్రీజా ఫ్యాకల్టీ పేరుతో ఓ ప్రైవేటు సెక్యూరిటీ సంస్థను ఏర్పాటుచేసింది. మాధవితో పాటు సికింద్రాబాద్ అడ్డగుట్ట ప్రాం తానికి చెందిన యాదగిరి కుమారుడు సాయి కలిసి ఉంటున్నట్లు తెలిపారు. సాయి కార్ఖానా లోని డీఎంకే ఆసుపత్రిలో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం మాధవి కుమారుడు పవన్‌కు మెసేజ్ చేసి ఒక ఆటోతో పాటు రూ.20 వేల నగదు, రూ. 8 వేల ఫోన్ చేసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. అయితే సోమవారం ఉదయం మాధవి ఆత్మహత్య చేసుకుందని కుమారుడు పవన్‌కు సాయి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో పవన్ వెంటనే మాధవి ఉంటున్న నివాసానికి చేరుకొని చూడగా రక్తపుమడుగులో పడివున్న మాధవిని చూసి బోరున విలపించాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే మాధవిది హత్యా లేదా ఆత్మహత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించామని, నిందితులను త్వరలో పట్టుకుంటామని సీఐ తెలిపారు.